## ఆత్మ సంభంధమైన కట్టడు పురాయి నెం: 137

# మహిమకరమైన వెయ్యేండ్లపాలన

## (The Glorious Millennium)

1కొరింధీ 2:9-11, "ఇందును గూర్చి, దేవుడు తన్ను ప్రేమించువారి కొరకు ఏమి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరముకాలేదు అని వ్రాయబడియున్నది. మనకైతే దేవుడు వాటిని తన ఆత్మవలన బయలుపరచి యున్నాడు. ఆ ఆత్మ అన్నిటిని దేవుని మర్మములను కూడ పరిశోధించు చున్నాడు". యెషయ 27:13, "ఆ దినమున పెద్ద బూర ఊదబడును, అవూరు దేశములో నివశింప సిద్ధమైన వారును, ఐగుప్తు దేశములో వెలివేయబడిన వారును, వచ్చెదరు. యెరుషలేములో నున్న పరిశుద్ధ పర్వతమున యెహోవాకు నమస్కారము చేయుదురు." ఈ సమయాను సారమైన అంశమును గూర్చి ప్రవక్త ఏమి చెప్పియున్నాడో మనము చూద్దాము.

ఇది నిర్గమనమునకు సమయమైయున్నది. ఇది బయటకు, వాగ్దానభూమికి పిలువబడు సమయమైయున్నది, కేవలము మరొక దేశమునకు వెళ్ళే వాగ్దానముకాదు, కాని ఒక గృహమునకు, వెయ్యేండ్ల పాలనకు, ఇది బయటకు పిలవబడు సమయమై యున్నది. ఈ దేశము యొక్క అక్రమము ప్రజలను, తిరిగి వాగ్దాన భూమి పైకి నిండియున్నది. ఆమె రోతగా యున్నది. ఇప్పుడు మీరు దీనిని గమనించాలని నేను వెయ్యేండ్ల పాలనకు నడుపుచున్నది, దానిని అక్కడ అరవముద్ర యొక్క ప్రేరేపణ క్రింద మనము కనుగొన్నాము (ప్రకటన 6:12-17), అది ఎలా వెయ్యేండ్లపాలన కొరకు శుద్ధిచేయబడుతుందో, అది ఎన్నడూ ఇది వరకు భోధించబడి యుండలేదు. అగ్ని స్థంభము, వెయ్యేండ్ల పాలనకు వారిని నడిపించుచున్నది.

గమనించండి, అగ్ని స్తంభము దేవుని నాయకత్వము క్రింద, ఇశ్రాయేలును దాస్యమునుండి బయటకు నడిపించియున్నది. అగ్ని స్థంభము, దేవుని యొక్క నాయకత్వము క్రింద, దేవుడు అగ్నియైయున్నాడు, మరియు అగ్నిస్తంభము మాత్రమే ప్రవక్తను అభిషేకించి యున్నది, మోషే పిలవబడి యున్నాడని అగ్ని స్థంభమే ఒక పరలోకపు సాక్ష్యముగా నిలబడవలసి యుండెను. (నిర్గమ 13:21-22:14:19-24).

ఈ సారి (దేవునికి మహిమ) అగ్ని స్తంభమును ప్రజల మధ్యలో చూస్తున్నాము. అగ్ని స్థంభము మనలను వెయ్యేండ్ల పాలనకు నడిపిస్తుంది, అక్కడ ఈ నిర్గమనము తరువాత, ఆయన ఆ గొప్పవెయ్యేండ్ల పాలనలో, తన ప్రజల యొద్దకు తిరిగి వస్తాడు, అక్కడ మనము ఆయనతో శాశ్వతముగా జీవిస్తాము. ఆయన ఎల్లప్పుడు తండ్రియొక్క వాక్యమును కలిగియున్నాడు. అది సత్యమైయున్నవి ఎల్లప్పుడు ఋజువు చేస్తారు.

మొదటి నిర్గమనము, ఆయన ఏమిచేశాడు ? ఆయన వారిని ఒక సహజమైన దేశమునుండి, మరొక సహజమైన దేశమునకు నడిపించాడు (ఐగుప్తు నుండి కానానుకు రెండవ నిర్గమనము, వారిని ఒక ఆత్మసంభంధమైన పరిస్థితినుండి, పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మము లోనికి తెచ్చియున్నాడు. (అ॥కా॥ 2:14-36) ఇప్పుడు, ఆత్మ సంభంధమైన పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మము నుండి, తిన్నగా దీని తరువాత, తిరిగి నిత్యమైన వెయ్యేండ్ల పాలన యొక్క దేశములోనికి తీసుకొని వెళ్ళుచున్నాడు. (ప్రకటన 20:4-6, 5:9-10).

అలాగైతే వివాహపు విందు సమీపమైయున్నదని మనము చూడగలము. ఇప్పుడు వేరు మరలా మిమ్మును చూడకపోయినట్లైతే, గుర్తుంచుకోండి, వివాహపు విందు నొద్ద చూస్తాను. అప్పుడు వాగ్దానము ప్రకారము రాజ్యము జారీ చేయబడుటకు, సంఘము పైకి తీసుకొనబడుట, దుష్టులు నాశనము చేయబడుట, మరియు అరసముద్ర క్రింద ప్రపంచము, చెడుగును మురికిని ప్రపంచము నుండి తీసి వేయుటకు, ఆరవ ముద్ర క్రింద, అగ్ని పర్వతముల లావా ద్వారా శుద్ధి చేయబడుతుంది, (యెషయా 13:6-13), రాబోయే ఒక ప్రకాశమైన నూతన వెయ్యేండ్ల యుగమును తెచ్చుటకు, తిరిగి ఆమెను మలచుతుంది. ఈ మూడంతల ప్రత్యక్షతలన్నిటిని మనము చూసినపుడు : క్రీస్తులో యున్న దేవుడు, సంఘములోయున్న క్రీస్తు, రాబోవుచున్న రాజ్యము, క్రీస్తుకు మరియు ఆయన వధువుకు ప్రాతినిధ్యముగా, ఆదాము మరియు హవ్వలు వధువు క్రీస్తునకు ప్రాతినిధ్యము వహిస్తూ, ఏదెను తోటకు తిరిగి విమోచించబడతారు, మరియు ఆయన వాగ్దానము ప్రకారము రాజ్యము పునరుద్ధరించబడుతుంది.. దేవునికి స్తోత్రము.

ప్రభువైన యేసురాకడ నొద్ధ, ఆయన యొక్క రాకడను నిజముగా ప్రేమించు వారు, దాని కొరకు జీవించువారు, ఆయన మధ్యాకాశములో ప్రత్యక్షమైనప్పుడు,

(సంఘము) క్రీస్తునందుండి మృతులైనవారు మొదటలేస్తారు, మరియు మనము రెప్పపాటులో మార్పుచెందుతాము. (1 థెస్సలో 4:13-17, పిలిప్పీ 3:20-21). మిగిలిన వారికి దానిగూర్చి ఏమియు తెలియదు. గుర్తుంచుకోండి, ఆకాశములో ప్రత్యేకమైన వారికి తప్ప, చూడండి, ఎత్తబడుట ఆ రీతిగా యుంటుంది. మనము ఒకరినొకరము చూచు కొంటాము.

మిగిలిన ప్రపంచము వారిని చూడదు. ఒక రహస్యమైన ఎత్తబడుటగా, మనము పెళ్ళిపోతాము, ఆ సమయము కొరకు ఎదురుచూస్తున్నాము. ఇప్పుడు వెయ్యి సంవత్సరములు ఆమహిమగల వెయ్యేండ్ల పాలన కొరకు తిరిగివస్తాము, కడమ మృతులు ఒక వెయ్యేండ్లు బ్రతకలేదు, మరియు అప్పుడు సాధారణ పునరుద్ధానము వస్తుంది. అక్కడ ఇశ్రాయేలీయులందరూ... (ప్రకటన 20:11-15)

'ఇప్పుడు ఆరవముద్ర తెరబడుటను మనము చూస్తాము, అది మూడంతల ఉద్దేశ్యమును కలిగియున్నది. ఇప్పుడు, ఇక్కడ ఆ ఉద్ధేశ్యమ్నుది: మొదటి విషయమేమనగా బుద్ధిలేని కన్యకలు, శుద్ధి చేయబడుట కొరకు, శ్రమల కాలము గుండా వెళ్ళవలసియున్నది (ప్రకటన 6:12-17). ఆమె వర్తమానమును త్రోసివేసి నందుకు, ఆమె అవిశ్వాసపు పాపముల కొరకు ఆమె శుద్ధిచేయబడ వలసి యున్నది. ఇది శ్రమలకాలములో ఆమె కొరకు చేయబడుతుంది. అవి

ప్రకటన 7వ అధ్యాయములో అవిచుట్టి వేయబడుటను మనము చూస్తాము, ఇక్కడ 6 మరియు 7 అధ్యాయములో (ముద్ర) అదే ఆమె శుద్ధిచేయ బడవలసి యున్నది, మరియు ఆమెకు తెల్లని వస్త్రములు ఇవ్వబడి యున్నవి (ప్రకటన 7:13-17).

ఇప్పుడు, ఆమె వధువుకాదు. కాని అది సంఘమైయున్నది. బహుశ ఈ శుద్ధమైన ప్రజలకు వర్తమానమును స్వీకరించే అవకాశము లేదు, లేక ఎలాగో వారు ఈ అబద్ధ ప్రవక్తల ద్వారా గ్రుడ్డి వారుగా చేయబడ్డారు. వారికి అవకాశము దొరక లేదు, ఇంకనూశారువారి హృదయములో నిజముగా వారు యధార్థముగా యున్నారు, వారి హృదయము దేవునికి తెలుసు, మరియు ఇక్కడవారు ఈ సమయములో శుద్ధిచేయ బడతారు.

“మీరు గమనించారా, అదే మరొక శుద్ధి చేయుకాలము : ఆమె ప్రోగైనపుడు అది ఇశ్రాయేలుకై యున్నది. అది రెండవ భాగము దేవుడు శ్రమల కాలములో ఇశ్రాయేలును శుద్ధిచేస్తాడు (దానియేలు 12:1-3; యిర్మీయా 30:4-9) అక్కడ ప్రోగయ్యే కోట్ల మందిలో, అక్కడ ఎన్నుకోనబడిన ఒక లక్షా నలుబదినాలుగు వేలమంది, మరియు వారును శుద్ధిచేయబడతారు (ప్రకటన 7:1-8; జకర్యా 13:4-9) దేవుడు ఇశ్రాయేలును శుద్ధి చేయుచున్నాడు.. గమనించండి, అక్కడ భూమి అంతయూ శుద్ధిచేయబడవలసి యున్నది. అక్కడ అది ఎలాంటి కార్యమనగా, చంద్రుడు, నక్షత్రాలు, మరియు ప్రకృతి అంతయూ శుద్ధి చేయబడుతుంది. అది ఏమై యున్నదో మీరు చూస్తారా? భూమి ఆమెను ఆమె శుద్ధిచేసుకొంటుంది, శుద్ధి చేయబడుతుంది. వెయ్యేండ్ల పాలనకొరకు సిద్దమవుతుంది.

వెయ్యేండ్ల పాలనపైకి వచ్చుచున్నది. మరియు చూడండి, ఏదైనను దానిలో మురికి కలిగియున్న సమస్తమూ, అరవముద్ర సమయములో శుద్ధిచేయబడు తుంది. (యెషయ 24:1-6; మత్తయి 24:29-31). ఇప్పుడు, ఏడవ ముద్ర విప్పబడుటను మీరగమనించారా, అది కూడా మూడంతల మర్మముతో యున్నది. ఇది నేను మాట్లాడతాను, నేను మాట్లాడి యున్నాను, అది ఏడు ఉరుముల యొక్క మర్మమై యున్నది. పరలోకము లోని ఏడు ఉరుములు ఈ మర్మమును విప్పుతాయి. అది తిన్నగా యేసుక్రీస్తు యొక్క రాకడనొద్ధ యుంటుంది. ఏలయనగా, ఆయన ఎప్పుడు తిరిగి వస్తాడో ఎవరికీ తెలియదని క్రీస్తు చెప్పాడు మత్తయి 24:32-44; ప్రకటన 8:1-5 మరియు ప్రకటన 10వ అధ్యాయము.

వెయ్యేండ్ల పాలన ప్రారంభమైనపుడు, అవిశ్వాసులు ఎలా భూమి మీద నుండి తీసి చేయబడతారో? నిద్రించుచున్న కన్యకలతో పాటు ఆవిశ్వాసులు, శ్రమల కాలములోనికి వెళ్ళిపోతారు, మరియు ఆ ఇతరులు (అవిశ్వాసులు మరియు నిద్రించుచున్న కన్యకలు) మరియు ఇశ్రాయేలులోని శేషము బయటకు తీసివేయ బడతారు.

వెయ్యేండ్ల పాలనలో బుద్ధిలేని కన్యకలు ఎక్కడ యుంటారు? వెయ్యేండ్ల పాలనలో వారు సమాధిలో యుంటారు. “కడమ మృతులు వెయ్యేండ్లు గడుచువరకు బ్రతుక లేదు.” (ప్రకటన 20:5) వెయ్యేండ్ల పాలన వెయ్యేండ్లా లేక కేవలము ఒక

కాలపు లెక్కింపా ? అది ఒక వెయ్యియేండ్లు (ప్రకటన 20:4-6) ముగిసిన తరువాత ప్రపంచము ముక్కలు కాబోవుచున్నదని నేను భయపడను. అదంతయూ అక్కడ ఒక వెయ్యేండ్ల పాలన యుండబోవుచున్నది. దేవుడు తన సొంత ఉద్దేశ్యమును ఓడించడు. నేను ప్రార్థించేదేమనగా,

"ప్రభువా, ఆయన వచ్చినపుడు వెళ్ళుటకు నేను సరిగా యున్నానా?" అది ఒకే భయమునాకున్నది."

ప్రభువా, నేను నిన్ను సంతోషరిచినా?" చూడండి, మనిషి ఏంచేస్తాడో అని భయపడ వద్దు, దేవునికే భయపడుము. ఆయనన్నాడు, శరీరమును చంపువానికి భయపడ వద్దు, కాని శరీరమును మరియు ఆత్మను నాశనము చేయువానికి భయపడుము (మత్తయి 10:28) "అక్కడ ఒక మృతుల పునరుత్థానము ఉండబోవు చున్నది. ఆయన దానిని నిర్ధారిస్తాడు. అది నిజము, ఆయన దానిని ఋజువు చేస్తాడు. అక్కడ సంఘము యొక్క ఎత్తబడుట ఉండబోవుచున్నది. "అది ఎలాగు యుండబోవు చున్నది?" నాకు అది తెలియదు. కాని ఆయన దానిని ఋజువు చేస్తాడు. ఆయన వాక్యము సత్యమై యున్నది (1కొరింథీ 15:35-58), అక్కడ ఒక వెయ్యేండ్ల పాలన యుంటుంది. ఆయన దానిని ఋజువు చేస్తాడు. అది ఆయన వాక్యమై యున్నది. అక్కడ క్రొత్త ఆకాశము మరియు క్రొత్తభూమి యుంటుంది. (ప్రకటన 21:1)

ఆయన దానిని ఋజువు చేస్తాడు. కారణము ఆయన వాక్యము అలాగు చెప్పి యున్నది. నీతిమంతులు అక్కడ యుంటారు. దానిని కూడా ఆయన ఋజువు చేస్తాడు. అది నిజము. ఈ వాక్యములో భాగముగా తయారు చేయబడియున్నవారు మాత్రమే వారి యుగములో, ఈ వాక్యములో వారి స్థానమును చూస్తారు. వారు మాత్రమే అక్కడ యుంటారు, కారణము అది ఏమైయున్నదో, అదే ఆయన వాక్యమై యున్నాడు. ఒక స్త్రీ ఏమైయున్నది? పురుషుని స్వరూపమైయున్నది. సంఘమనగా ఏమిటి? వాక్యము యొక్క స్వరూపమై యున్నది (ఆది) 1:26-27; 1 కొరింథీ 15:49) చూడండి, అది ఖచ్చితముగా, చూడండి? కాబట్టి ఖచ్చితముగా సరిగ్గా అది అక్కడ యుంటుంది. ఆయన వాక్యములోని నిజమైన విశ్వాసులు మాత్రమే దీనిని తెలుసుకొంటారు మరియు దానిని నమ్ముతారు. అది సత్యమై యున్నదని ఋజువు చేయుటకు (అది నిజము), దేవుడు వారికి సహాయము చేసాడు.

ఇప్పుడు గమనించండి, కొన్నిసార్లు బూర ప్రజలు సమాజముగా ఏకముగా కూడుటకు, ఒక దాని కొరకు ప్రజలను పిలుస్తుంది. కొన్నిసార్లు ఒక ప్రాముఖ్యమైన వ్యక్తిని, యోసేపువలె, అది ప్రకటించింది. యోసేపు ప్రత్యక్షమవుతున్నప్పుడు, వారు బూరను ఊది యున్నారు. అది. ఎ ఆగొప్ప బూరకు గురుతుగా యున్నది, (కొద్దిసేపటి తరువాత మనము దానియొద్దకు వెళదాము), యెషయాలో ఆ గొప్ప బూర ఊదబడినపుడు, మరియు అక్కడ జండా పైకి ఎత్తబడుతుంది. తరువాత అప్పుడు ఒక సమయము వస్తుంది, అగొప్ప బూర ఊదబడుతుంది; మరియు అన్ని దేశములు యెరుషలేము నొద్దకు ప్రాగవుతాయి. అది వెయ్యేండ్లపాలన ప్రారంభమైనపుడు, ఆ గొప్ప బూర యెషయ 27:12 మరియు 13లో ఆయన గొప్ప బూర ఊదుతాడు, అప్పుడు దేశములన్నియు, ఇశ్రాయేలు తన జన్మభూమిలో యున్నదని, దేవుడు ఆమెతో యున్నాడుని గుర్తిస్తారు.

తరువాత పెండ్లి కుమార్తె, పెండ్లికుమారునితో యుండుటకు మరియు పెండ్లి కుమారుడు, పెండ్లి కుమార్తెలో యుండుటకు వస్తారు, (అప్పుడు ఆ గొప్ప వెయ్యేండ్ల పాలన, పూర్తి ప్రపంచము అణుశక్తితో నాశనమైన తరువాత; మరియు అక్కడ ఒక క్రొత్త ఆకాశము మరియు క్రొత్త భూమి యుంటుంది.) మనము సదాకాలము జీవిస్తాము (యెషయా 19:23-25) సాతాను, ఈ యుగదేవత, వాడి జ్ఞానము ద్వారా మంచి చెడ్డలు కలగలుపు వృక్షము నుండి ప్రజలను తిననిచ్చుచున్నాడు... గమనించండి. సాతాను వాడి జ్ఞానము ద్వారా, ఈ దృష్ట యుగములో, ప్రజలు మంచి చెడ్డల వృక్షము నుండి తినుటకు కారణమైనాడు, వాడి యొక్క మంచి చెడ్డల తెలివి ద్వారా, ఒక పెద్దక్రైస్తవ నాగరికతను నిర్మించుచున్నాడని వాడు చెపుతున్నాడు. ఒక గొప్ప క్రైస్తవ నాగరికత, (ఆది 3:1-5), కాని క్రీస్తు యొక్క చిన్న కన్యకమంద, వధువు, వాడి యొక్క జ్ఞానమును లెక్కచేయదు. ఆమె వాడి నుండి స్వేచ్ఛగా యుంచుకొంటుంది. (సామెతలు 3:5-6) అది ఏమిటి?

ఇప్పుడు, మనము ఒక్క నిమిషము ఆమె గూర్చి మాట్లాడుదాము? ఆమె వాక్యము యొక్క వధువైయున్నందున, వాక్య పెండ్లి కుమారునితో వెయ్యేండ్ల పాలన కొరకు హనీమూన్ కొరకు (అది నిజము), ఆమె ప్రభువు కొరకు కనిపెట్టు చున్నది హనీమూన్ అనగా భావము క్రొత్తగా వివాహైన భార్య భర్తలు ఒంటరిగా గడుపుటకు

వెళ్లే ఆనంద సమయము (హెబ్రీ 9:27-28) (తే॥త॥ దారుడు) ఏలయనగా మలాకీ 4 యొక్క ప్రవచనము ముందుకు వచ్చినపుడు, భూమి మిక్కుటమైన వేండ్రముతో కాలిపోతుంది, మరియు నీతి మంతులు అభూడిదపై నడుస్తారు.

అది ఎన్నడూ యోహాను కాలములో జరిగియుండలేదు. అంత్యకాలపు సంఘమునకు విత్తనము చల్లలోపు వ్యక్తి ఎక్కడయున్నాడు? ఆ పరిపక్యమగుచున్న

విత్తనము ఏది, ఆ వాగ్దానము చేయబడిన ఏలీయా? మరియు అతని దినముల తరువాత, మహాశ్రమల కాలము లోనికి వస్తుంది, మరియు భూమిని కాల్చివేస్తుంది. సంఘము మరియు క్రీస్తు తిరిగి వచ్చినపుడు, భూమి శుద్ధిచేయబడినపుడు, వారి బూడిదపై వెయ్యేండ్ల పాలనలో క్రీస్తు మరియు వధువు నడుస్తారు మరియు వారు పరిపాలన చేస్తారు. సువార్త ఎన్నడూ వినని అన్యులు, ఆ సమయములో లేపబడతారు, మరియు దేవుని యొక్క కుమారులు ప్రత్యక్ష పర్చబడతారు. ఆయన ఏలవలసియున్నట్లైతే, వారిపై పాలన చేయుటకు ఆయన ఎవరినినో కలిగి యుండవలసియున్నాడు, ఆయన ఒక రాజ్యమును కలిగియున్నాడు. “మరియు వారు క్రీస్తుతో పరిపాలించారు, ఏలుబడిచేశారు.” ఇనుపదండముతో దేశములను క్రీస్తు ఏలియున్నాడు. ఇప్పుడు సువార్త......

ఆయన ఇక్కడ యుండినప్పుడు సరిగ్గా యుండినట్లుగానే, ప్రత్యక్ష పర్చబడిన దేవుని కుమారులు ఎ అధికారముతో యుంటారు. బూడిదపై, ఆ ఏలుబడిలో అక్కడ వెయ్యేండ్ల పాలన వస్తుంది. (రోమా 8:18-21).

మనము అనేకమైన పోరాటములను, ఆత్మ సంభంధమైన పోరాటములను కలిగియున్నాము. ఎన్నో గొప్ప విజయోత్సవపు దినములను సంఘము కలిగి యున్నది, నా భావము సంఘము, క్రీస్తు యొక్క శరీరము, ఇప్పుడు సంఘశాఖా పద్ధతిని గూర్చి నేను మాట్లాడుట లేదు. నేను క్రీస్తు యొక్క శరీరమును గూర్చి మాట్లాడుచున్నాను. యుగములన్నిటి గుండా సంఘ వృక్షము, గొప్ప విజయోత్సవపు దినములను కలిగి యున్నది. మనము ఎన్నోయుద్ధములను కలిగి యున్నాము, యుద్ధములు, యుద్ధవార్తలు, మరియు విజయోత్సపు దినములు, విజయోత్సపు దినములు, విజయోత్సపు దినములు, అది చివరగా అర్మెగెద్దోను యుద్ధముతో ముగుస్తుంది.

అది వానియొక్క అంతమైయున్నది. ఆమె అర్మెగెద్దోను యుద్ధమునకు వచ్చినప్పుడు, అది సమస్తమును పరిష్కరిస్తుంది. సరిగ్గా ఆ గొప్ప వెయ్యేండ్ల పాలనకు ముందు, అర్మెగెద్దోను భూమిని శుద్ధిచేయవలసి యున్నది (ప్రకటన 16:16, 19:11–16, యోవేలు 3:1–2). అణుశక్తి బ్రద్దలగుట ద్వారా అగ్ని పర్వతములు బుగ్గి ద్వారా తన్నుతాను శుద్ధి చేసుకొంటుంది,

మరియు భూమి మీద నానిన మనుషుల రక్తమును, పాపమును, మరియు నేరమును అది ముంచివేస్తుంది. ఆమె భూమి క్రిందకు మునిగి పోతుంది. అగ్ని పర్వతములు మరలా బ్రద్దలవుతాయి, మరియు నూతన పరుస్తాయి. మరియు ఆ గొప్ప వెయ్యేండ్ల పాలన కొరకు భూమిని శుద్ధి చేస్తుంది. ఒక ప్రజ ఆసమయులో ఇక్కడ జీవించుట కొరకు, ఆయన తన సంఘమును శుద్ధచేస్తాడు. ఆమెన్. అది నాకు ఇష్టము అని చెపుతాను. ఒక సమయము 'రాబోవుచున్నది, అది గొప్పగా యుంటుంది.....

అంతములో అక్కడ ఒకేయేసు మరియు ఆయన వధువు అనేక మందిగా యుంటారు, ఏకవచనము. మీకు అర్థమైనదా? అక్కడ సింహాసనము మీద ఒకే దావీదుయున్నాడు, దేవుని యొక్క సొంత హృదయానుసారమైన ఒకరాజు, అయిదువందల మంది భార్యలతో యున్నాడు. యేసు. యేసు వెయ్యేండ్ల పాలనలో ఆయన సింహాసనము మీద కూర్చొనుచున్నాడు. ఆదిలో తన భార్యతో యున్నట్లుగా, పునరుత్థానములో సర్వశక్తుడైన దేవుని ద్వారా భూమిలో నుండి, అనేక మంది సభ్యులుగా సృజించబడుట, అక్కడే నీవున్నావు.

వెయ్యేండ్ల పాలనలో తోడేలు మరియు గొర్రెపిల్ల కలిసి మేస్తాయి, మరియు సింహము, ఎద్దుతో పాటు గడ్డిమేసి దానితో విశ్రమిస్తుంది (యెషయా 11:1–10) వెయ్యేండ్ల పాలనలో అవి గాయపర్చుకొనవు లేక నాశనము చేసుకొనవు. దయ్యము వెళ్ళి పోతుంది (ప్రకటన 20:1–3) (కూరమృగములు చీల్చివేసి మరియు చించివేసి, జంతువులను తినునట్లుగా, అలాటి కార్యములు అవి చేయుచున్నట్లుగా, వాటిని చేయించుచున్నది దయ్యమే, (తె॥తే॥ దారుడు), దానిని చేయునది సాతానుడే. వారు లవొదికయ సంఘ కాలములో వాగ్దానము చేయబడిన మెస్సియా సూచనను గుర్తించ

గలిగినట్లైతే, మనుష్యకుమారుని యొక్క సూచన, మనుష్యకుమారుని పేరులో ఆయన వచ్చాడు. ఇప్పుడు, పెంతికొస్తు యుగము గుండా, ఆయన దేవుని కుమారుడుగా, పరిశుద్ధాత్మగా యున్నాడు. ఇప్పుడు, తరువాత కార్యము వెయ్యేండ్ల పాలన, దావీదు కుమారుడు, ముగ్గురు కుమారులు, ఒకే దేవుడు, అదే తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ అదే దేవుడు దావీదు కుమారుడు, (పరిశుద్ధ యోహాను 9:35-38, మత్తయి 14:33; అ.కా 9:20), మనుష్య కుమారుడు (లూకా 18:38-39, 17:26:36 మత్తయి 26:56), దేవుని కుమారుడనగా, ఎల్లవేళలా అదే దేవుడై యున్నాడు. కేవలము మూడు వేర్వేరు పనులు, కార్యాలయములు,

ఆయన మరణము, సమాధి, పునరుత్థానము తరువాత, పెంతెకొస్తు దినము ఆయన దేవుని కుమారుడుగా, ఆత్మగా, పరిశుద్ధాత్మ రూపములో వచ్చియున్నాడు. ఆయ ఏమిచేయు చుండెను? ఆయన తన్ను తాను మార్చుకొనుచూ, వేరైన రూపములో, తన్ను తాను తన ప్రజలకు తెలియపర్చుకొనుచున్నాడు. పరిశుద్ధాత్మవలె, అది దేవుడై యున్నాడు. సంఘముగములగుండా పని చేయుటకు, పరిశుద్ధాత్మగా, దేవుని యొక్క కుమారుడుగా వచ్చియున్నాడు. కాని వెయ్యేండ్ల పాలనలో, దావీదు సింహాసనము మీద కూర్చొనుటకు, ఆయన దావీదు కుమారడుగా వస్తాడు; "ఇప్పుడు ఆయన తండ్రి సింహాసనము మీదయున్నాడు. మరియు అప్పుడు ఆయన చెప్పాడు, "నేను జయించి నా తండ్రి సింహాసనము మీద కూర్చొన్న ప్రకారము, జయించువాడు నా సింహాసనము మీద కూర్చొంటాడు" (ప్రకటన 3:21), కాబట్టి వెయ్యేండ్ల పాలనలో ఆయన దావీదు కుమారుడై యున్నాడు. అది ఏమిటి? ఒకే దేవుడు ఎల్లవేళలా, తన రూపమును మార్చుచున్నాడు.

అంతమట్టకు ఎరుగుటకు మనము శ్రద్ధవహించవలెను; దేవుడు దానిని వాగ్దానము చేశాడు. అది ఎలాగు యుండబోవు చున్నది? నేను మీకు చెప్పలేను, కాని దేవుడు ఆ విధముగా చెప్పియున్నాడు. ఆయన యేసు క్రీస్తును రెండవసారి పంపుతాడు. ఆయన భౌతిక మైన రూపములో వస్తాడు. ఆయన తన సొంత వారిని తీసుకొంటాడు. ఆయనతో విమోచించబడిన వారితో ఒక వెయ్యేండ్ల పాలన భూమి మీద యుంటుంది. అదే ఆయన వాగ్దానము చేసియున్నాడు. మరియు మనము ఆ ఘడియను సమీపించుటకు ఎదురుచూస్తున్నాము.

దేవుడు క్రీస్తులో తాకబడగలుగునట్లుగా శరీరధారియై మనమధ్య నివశించాడు. మరియు రాబోవుచున్న ఆ వెయ్యేండ్ల పాలనలో, దేవుడు క్రీస్తు రూపములో దావీదు సింహాసనము మీద కూర్చొంటాడు (యెషయ 9:6-7; 22:22, లుకా 1:30-33), సంఘము, ఆయన వధువు, భార్యా భర్తలు ఏకముగా ...

సంఘము గృహమునకు వెళ్లి, భూమి మీదకు తిరిగి వచ్చు వరకు మనము వెయ్యేండ్లు కలిగియున్నాము... అప్పటి వరకు కాలము ఎన్నడూ ఆగిపోదు. తరువాత క్రొత్త అకాశము మరియు క్రొత్త భూమిలో, కాలము ఆగి పోతుంది. (ఎఫెసీ 1:10).

ఇప్పుడు, వెయ్యేండ్లపాలన, క్రొత్త ఆకాశము మరియు కొత్త భూమికాదు. వెయ్యేండ్ల పాలన తరువాత పాపము ఇంకనూ అక్కడ యుంటుంది. ఓడలోనికి వెళ్ళిన నోవహుకు, వెయ్యేండ్ల పాలన ఒక మాదిరిగాయున్నది, దానిమీదుగా యోయ బడ్డాడు, మరియు హామును వారందరిని అవతలి వైపునకు తెచ్చాడు. మరియు పాపము ఓడలో నుండి బయటకు వచ్చింది చూడండి?

కాని హనోకు, మార్పుచెందిన వ్యక్తి, పైకి వెళ్ళిన వధువుకు మాధిరిగాయున్నది. జల ప్రళయములో పైకి మోయబడిన వ్యక్తి కాదు తె॥త॥ దారుడు (హెబ్రీ 11:5-6) పాపము ఇంకనూ వెయ్యేండ్ల పాలన ఆవలకు ఉంటుంది. (ప్రకటన 20:7-10) కాని వెయ్యేండ్ల పాలనలో కాదు. చూడండి? వెయ్యేండ్ల పాలనలో సమాధానమై యున్నది (యెషయా 65:17-25), అయితే వెయ్యేండ్ల పాలనకు ఆవల పాపము పరిష్కరించబడుతుంది, మరియు అప్పుడు కాలము మాసిపోతుంది.

వెయ్యేండ్ల పాలనలో, జగత్తు పునాధికి ముందే నిర్ణయించబడిన వారిని, తన చుట్టూ ఏలికలుగా కలిగి, ఎలోహిం, సింహాసనము మీద కూర్చొంటాడు. సంఘము, నులి వెచ్చగా యుంటను మనము చూసియున్నాము, ఎన్నుకొనబడిన వధువుకు బయట, ఎవరైనను శ్రమల కాలము గుండా వెళతారు. వారు మొదటి పునరుత్థానములో లేవరు: “ఆ వెయ్యి సంవత్సరములు గడుచువరకు కడమ మృతులు బ్రదుకలేదు. (ప్రకటన 20:5). కేవలము ముందుగా ఎన్నుకొనబడినవారు, ముందుగా నిర్ణయించబడిన వారు ఎన్నుకొనబడిన వధువు, దేవుని యొక్క సొంత ఎన్నికలు” (బెన్హాం సోదరుడా, వారు ఎవరు?) నాకు తెలియదు? అది ఎవరోనేను చెప్పలేను, కాని వారు అక్కడ ఉండబోవుచున్నారని నాకు తెలుసు, ‘కారణము’ వారు అక్కడ

యుంటారని ప్రభువు చెప్పాడు. చూడండి? వారే శ్రమల కాలమునకు ముందు పైకి, వెళతారు, (ప్రకటన 3:10), కాని వారిలో మిగిలిన వారు శ్రమల కాలము గుండా వెళతారు. క్రిందకి వెళతారు. వెయ్యేండ్ల పాలనకు ముందు సమస్తమూ నాశనము చేయబడుతుంది. తరువాత నీతి మంతులు, వెయ్యేండ్ల పాలనలోనికి వచ్చి మరియు ఒక వెయ్యిసంవత్సరములు జీవిస్తారు.

ఆ వెయ్యి సంవత్సరముల తరువాత ధవళసింహాసనపు తీర్పువస్తుంది. తరువాత మృతులు, మంచి వారు మరియు చెడ్డవారు లేపబడతారు (మత్తయి 26:31-40) మరియు గ్రంధములు విప్పబడినవి. మరియు జీవ గ్రంధము విప్పబడింది; మరియు పరిశుద్ధులు, భార్య మరియు భర్త, కూర్చొని ప్రపంచమునకు తీర్పుతీర్చు తారు (ప్రకటన 20:11-16) అది నెరవేరినపుడు చెప్పబడింది. "ఆయన ఇనుప దండముతో అన్ని దేశములకు తీర్పుతీర్చును" (ప్రకటన 2:26-28; కీర్తన 2 అ॥) అన్ని దేశములు ఆయన ముందు నిలబడతాయి, మరియు ఆయన ఇనుప దండముతో వారిని ఏలుతాడు. ఆయన మేకల నుండి గొర్రెలను వేరు చేస్తాడు." నన్ను విడిచివెళ్ళండి. అని మేకలతో చెపుతాడు. "రండి, నా తండ్రి చేత ఆశీర్వదించబడిన వారాలారా, అని గొర్రెలతో చెపుతాడు." ఇప్పుడు తరువాత, ఈ భూమి మీద మొత్తము పరిశుద్ధులు బసచేయు కూటము జరుగుతుంది.

మరియు సాతాను తానున్న చెరనుండి విప్పబడి, పరిశుద్ధులతో యుద్ధము చేయుటకు వెళతాడు. సరిగ్గా వాడు మహిమలో మొదట ఆరంభించినట్లుగా ప్రకటన 20:7-10, అప్పుడు దేవుడు అగ్ని గంధకములను ఆకాశముల నుండి కురిపిస్తాడు, మరియు మొత్తంభూమి తీసివేయబడుతుంది.... పేలిపోయి నాశనమవుతుంది. సముద్రము ఇక ఎంత మాత్రమును లేదు, నీళ్ళు ఎంతమాత్రములేవు, భూమి మీద ఏదియు ఎంత మాత్రము ఉండదు. అగ్ని పర్వతములు బద్దలై, పేల్చి చిమ్మివేయ బడతాయి, మరియు సమస్తము... " మరియు నేను క్రొత్త ఆకాశమును క్రొత్తభూమిని చూసితిని, ఏలయనగా మొదటి ఆకాశము మరియు మొదటి భూమి గతించిపోయెను, మరియు సముద్రము ఇక ఎంత మాత్రమునులేదు. యోహాను అను నేను, ఆ పరిశుద్ధ పట్టణము తన భర్తకొరకు అలంకరింపబడిన పెండ్లికుమార్తెవలె సిద్ధపడి పరలోక మందున్న దేవుని యొద్దనుండి దిగివచ్చుట చూసితిని, దానిని గుర్తుంచుకోండి. ఈ వధువు.. ఇదిగో దేవుని యొక్కగుదారము మనషులతో యున్నది," ఈ పదిహేను

వందల మైళ్ళ చతురస్రాకారపు, పిరమిడ్ ఆకారము లోయున్న పట్టణము మీద దేవుడు వారితో నివశిస్తాడు.

ఆ పట్టణపు పై భాగమున ఒక వెలుగు యుంటుంది. ఆమెన్ (ప్రకటన 21:1-27) ప్రశ్న: బ్రెన్హాం సొదరుడా భూమి ప్రేలిపోయి ప్రేలిపోయినపుడు వధువు ఎక్కడ యుంటుంది? లెగుళ్ళపై నుండి పడినపుడు, అది ఇశ్రాయేలు ప్రజలుయున్న ఒక గోషెను స్థలము వంటి దిగాయుంటుందా? ఇది సంభవిస్తుండగా వధువు భూమిమీద యుంటుందా? అలాగైతే ఎక్కడ? మరియు ఎత్తబడు సమయములో వధువు అంతయూ ఒకేస్థలములో యుంటుందా?

వధువు, భూమి ప్రేలిపోయినపుడు... ఎత్తబడుసమయమనగా, మృతులు మేల్కొనుట మరియు సజీవులు ఏకముగా వారితో మార్పుచెంది ప్రాగవుటతో ఎత్తబడుట జరుగుతుంది. ఇప్పుడు, వధువు... ఇప్పుడు, చూడండి, వెయ్యేండ్ల పాలనకు ముందే ఒక ఎత్తబడుట యుంటుంది. వెయ్యేండ్లపాలన మరియు ధవళ సింహాసనపు తీర్పు తరువాత, ఆ వెనుక భూమి కాలిపోతుంది. భూమి మీద పరిశుద్ధులు, మొత్తము కూడుకొని యున్నప్పుడు, సాతాను పరిశుద్ధ పట్టణమును ముట్టడిస్తాడు. మరియు పరలోకము నుండి అగ్నిగంధకములు కురిసి వారిని నాశనము మంచిది. ఇప్పుడు, అది లేఖనము. చేస్తుంది.

గుర్తుంచుకోండి ఈ మధ్యనే, నేను ఏడు బూరల మీద, భూరల పండుగ మీద భోధించు చుంటిని? నేనన్నాను. “అక్కడ ఒక ఎనిమిదవ దినము పండుగ యుంటుంది. కాబట్టి ఏడవదినము చివరిదైయున్నది. అదే వెయ్యేండ్లపాలన కాని అక్కడ ఎనిమిదవ దినము పండుగ యున్నది. అది ఎనిమిదవ దినమై యున్నట్లైతే, అక్కడ ఏడు దినము చేయున్నాయి, అది దానిని తిరిగి మొదటి దినముగా చేస్తుంది. తిన్నగా అది తిరిగి మొదటిదినమునకు వస్తుంది. వెయ్యేండ్ల పాలన సమాప్తమైన తరువాత, అప్పుడు తిరిగి ఏదెను స్థాపించబడుతుంది.

దేవుని యొక్క గొప్ప రాజ్యము తిరిగి వెనుకకు తీసుకొనబడుతుంది, ఏలయనగా గెత్సెమనె తోటలో సాతాను లో యేసు పోరాడియున్నాడు, మరియు ఎదెనును తిరిగి గెలుచుకొన్నాడు. అదే పరలోకములో దానిని సిద్ధ పర్చుటకు, మరలా తిరిగి వచ్చుటకు

వెళ్ళియున్నాడు. (యోహాను 14:1–3; 16:33)

ప్రశ్న : సంఘయుగము సమాప్తమై మరియు నల్లబారియున్నది, వధువు పిలువబడి యున్నది. మనము ఇది వరకే శ్రమల కాలములో ప్రవేశించి యున్నామా?

లేదు, లేదు, లేదు, మీరు ప్రవేశింపలేదు... దాని మీద ఎక్కువ సమయము నాకుంటే బాగుంటుందని కోరతాను. చూడండి? చూడండి? ఆమె సంఘము నుండి తీసివేయబడినప్పుడు, అప్పుడు సంఘయుగము ఆగిపోతుంది. లవొదికయ అస్థ వ్యస్థములోనికి వెళ్ళిపోతుంది. వధువు మహిమ లోనికి వెళుతుంది, మరియు ఇశ్రాయేలు తన యొక్క ప్రవచనమును పొందుచుండగా, మూడున్నర సంవత్సరములు, బుద్ధిలేని కన్యకల మీదకు మహాశ్రమల కాలం. వస్తుంది, అప్పుడు ఇశ్రాయేలు మీదకు శ్రమలకాలము వస్తుంది, అప్పుడు హర్మగెద్దోను యుద్ధము వచ్చి సమస్తమును నాశనము చేస్తుంది. మరియు అప్పుడు పెండ్లి కుమార్తె పెండ్లి కుమారునిలో ఒక వెయ్యి సంవత్సరములు తిరిగి వెనుకకు వస్తుంది, అదే వెయ్యేండ్ల పాలను, దాని తరువాత ధవళ సింహాసనపు తీర్పు వస్తుంది, దాని తరువాత క్రొత్త ఆకాశము మరియు క్రొత్త భూమి, పట్టణము, పరలోకములోని దేవుని యొద్ద నుండి దిగవస్తుంది, నిత్యత్వము మరియు కాలము ఏకముగా మిళితమవుతాయి.

Reference:

"The Third Exodus", p. 17, 43-45 / Christ is the Mystery of God Revealed, pg. 83.

"How Can I Overcome?", par 61/ "The Seventh Seal", par 386-391

"Questions & Answers (64-0830E), COD pg. 1165,1167,1173,1160, Q-No. 404,406, 415,392

"Go Awake Jesus" (63-1103), par. E-48 / "Proving His Word (64-0816), par. 232

"Feast of the Trumpets", pg. 21+ 42 / "God of This Evil Age", par. 126

"Paradox" (64-02068), par. 111/"Questions & Answers (62-0527), COD pg 723, par. 177-178

"Victory Day", par. E-50 / "Marriage And Divorce", par. 38

"He That Is In You" (63-1110E), par. 176/"Recognizing Your Day and Its Message", par. 123

"The Patriarch Abraham", par. 14 Sirs, We Would See Jesus" (64-0304), par. 18

"Questions & Answers" (64-0830M), COD pg. 1092, part 142

"The Mighty God Unveiled" (64-0629), pg. 9/ "Unveiling of God" (54-0614M), par. 83-84

"Satan's Eden", par, 165 "Questions & Answers" (64-0823E), COD pg. 1045, 1010, par. 233 236,284

Spiritual Building - Stone No. 113 (Updated 2016) from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friendenstr. 69, D-75328 Schomberg. Germany, www.biblebelievers.de,

There's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The Seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it.(Bro. Branham in "Conduct-Order-Doctrine" pg.724)

Daniel Kattupalli
(PO) Kuntamukkala, (Via) G. Konduru,
Krishna Dist, A.P.. Pin - 521230, Cell: 7337055758